తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 202/R & T/Rect.2/2016

తేదీ : 06.02.2017

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్),(స్త్రీలు, పురుషులు)(కమ్యునికేషన్స్) 3216 పోస్టులు, యస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (ఏ.ఆర్) (స్త్రీలు, పురుషులు) 1067 పోస్టులు, ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డిపార్టుమెంటులో వార్డర్ (పురుషులు) 240 పోస్టులు, వార్డర్ (స్త్రీలు) 25 పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీ పురుష అభ్యర్థుల నుంచి నోటిఫికేషన్ Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ 22.07.2016న జారీ చేయడం జరిగింది.

2. పై పోస్టులకు ఫైనల్ రాత పరీక్ష 22.01.2017 తేదీన ఆంధ్రప్రదేశ్ లోని 5 కేంద్రాల్లో జరిగింది. పరీక్షలో 72,044 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 63,718 మంది ఉత్తీర్ణులయ్యారు. వెబ్‌సైట్ recruitment.appolice.gov.in లేదా "www.appolice.gov.in." నుంచి ఫలితాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల వివరాలు క్రిందిక పట్టికలో ఇచ్చాము.

**స్త్రీపురుష అభ్యర్థుల వివరాలు:**

| హాజరైనవారు | | | క్వాలిఫై అయిన వారు | | |
|---|---|---|---|---|---|
| పురుషులు | స్త్రీలు | మొత్తం | పురుషులు | స్త్రీలు | మొత్తం |
| 67,117 | 4,927 | 72,044 | 59,739 | 3,979 | 63,718 |

**కుల వివరాలు:**

| కులం | పురుషులు | | స్త్రీలు | |
|---|---|---|---|---|
| | హాజరైన వారు | ఉత్తీర్ణులు | హాజరైనవారు | ఉత్తీర్ణులు |
| OC | 4868 | 4282 | 187 | 149 |
| BC-A | 10075 | 9009 | 584 | 475 |
| BC-B | 8953 | 8052 | 506 | 414 |
| BC-C | 133 | 119 | 04 | 04 |
| BC-D | 16974 | 15475 | 1311 | 1128 |
| BC-E | 1949 | 1730 | 47 | 37 |
| SC | 19254 | 16895 | 1715 | 1368 |
| ST | 4911 | 4177 | 573 | 404 |
| **మొత్తం** | **67117** | **59739** | **4927** | **3979** |

**ప్రాంతాల వారి వివరాలు:**

| క్ర.సం | ప్రాంతీయ కేంద్రం | హాజరైనవారు |
|---|---|---|
| 1. | విశాఖపట్నం | 17,839 |
| 2 | రాజమహేంద్రవరం | 11,148 |
| 3 | విజయవాడ | 13,961 |
| 4 | తిరుపతి | 12,343 |
| 5 | కర్నూలు | 16,753 |
| | మొత్తం | 72,044 |

ఓ.సి. అభ్యర్థులకు ప్రతిపేపరులో క్వాలిఫైంగ్ మార్కులు 40% (అంటే 200 మార్కులలో 80 మార్కులు), బి.సి. అభ్యర్థులకు 35% (అఅంటే 200 మార్కులలో 70 మార్కులు), యస్.సి., యస్.టీ., మాజీ సైనికులకు 30% (అఅంటే 200 మార్కులలో 60 మార్కులు) కనీస మార్కులకు అనుగుణంగా ఫలితాలు నిర్ధారించడం జరిగింది. 22.01.2017వ తేదీన విడుదల చేసిన ఆన్సర్ కీ విషయంలో 76 అభ్యంతరాలు వచ్చాయి. ఈ అభ్యంతరాలన్నింటిని సంబంధింత నిపుణులు పరిశీలించారు. మూడు జవాబుల విషయంలో కరక్షన్లు చేశారు.

| | | Answer Key | Revised Answer Key |
|---|---|---|---|
| Series-A | Q.No.54 | 1 | 1 or 2 or 4 |
| Series-A | Q.No.67 | 3 | 3 or 4 |
| Series-A | Q.No.134 | 2 | 1 or 2 |
| Series-B | Q.No.34 | 1 | 1 or 2 or 4 |
| Series-B | Q.No.47 | 3 | 3 or 4 |
| Series-B | Q.No.157 | 2 | 1 or 2 |
| Series-C | Q.No.42 | 1 | 1 or 2 or 4 |
| Series-C | Q.No.55 | 3 | 3 or 4 |
| Series-C | Q.No.151 | 2 | 1 or 2 |
| Series-D | Q.No.34 | 3 | 3 or 4 |
| Series-D | Q.No.66 | 1 | 1 or 2 or 4 |
| Series-D | Q.No.147 | 2 | 1 or 2 |

4. ఆన్సర్ కీ లో పై కరక్షన్లను చేర్చిన తర్వాత ఫలితాలు ప్రకటించడం జరిగింది.

5. 264 అభ్యర్థుల ఫలితాలు విత్ హెల్డ్ చేయడం జరిగింది. ఫిజికల్ మెజర్మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు, ఫైనల్ రాతపరీక్షల్లో హాజరు కావడానికి గౌరవనీయ హైకోర్టు నుంచి అనుమతి పొందిన వారు కూడా ఇందులో ఉన్నారు. హైకోర్టులో కేసు పరిష్కారమైన తర్వాత వారి ఫలితాలు ప్రకటించడం జరుగుతుంది. అలాగే చాలా మంది అభ్యర్థులు ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో ధరఖాస్తు చేశారు. చాలా మంది ఆంధ్రప్రదేశ్ స్థానికులుగా బిసి, యస్.సి., యస్.టీ. కోటా కోరారు. బిసిలకు వర్తించే 35 శాతం క్వాలిఫైంగ్ మార్కులు, మాజి సైనికులకు, యస్.సి.,యస్.టి.లకు వర్తించే 30 శాతం క్వాలిఫైంగ్ మార్కులు

వర్తింపజేయాలని కోరారు. కాని వారు సంబంధిత సర్టిఫికేట్లు దాఖలు చేయలేదు. ఇలాంటి వారందరినీ ఓ.సి. అభ్యర్థులుగానే పరిగణించడం జరుగుతుంది. వారందరికీ ప్రిలిమినరీ రాతపరీక్షలోను, ఫైనల్ రాతపరీక్షలోను క్వాలిఫైంగ్ మార్కులు 40 శాతంగానే పరిగణించడం జరుగుతుంది. రిజల్టు ప్రకటించడం జరగని అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబరు 94414 50639 కి ఫోను చేయవచ్చు లేదా apslprb.pc@gmail.com.కి ఈ మెయిల్ చేయవచ్చు.

6. స్కాను చేయబడిన ఓఎంఆర్ షీట్లు 07.02.2017వ తేదీ నుంచి వెబ్ సైట్ recruitment.appolice.gov.in".
 లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 07.02.2017వ తేదీ ఉదయం 10 గం. నుంచి 10.02.2017 సాయంత్రం 5 గంటల వరకు డౌన్‌డోడ్ చేసుకునే అవకాశం ఉంది.

7. ఓ.ఎం.ఆర్.షీట్ వెరిఫికేషన్ చేయించాలనుకున్న అభ్యర్థులు స్కాను చేసిన ఓ.ఎం.ఆర్ కాపీని వెబ్‌సైటు నుంచి 08.02.2017వ తేదీ ఉదయం 10 గం. తర్వాతి నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సదుపాయం 10.02.2017వ తేదీ సాయంత్రం 5 గం. వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. వెరిఫికేషన్ ఫలితాలను అభ్యర్థికి ఈ మెయిల్ లేదా ఎస్సెమ్మెస్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. మార్కులు మెరుగుపడినట్లయితే అభ్యర్థి దాఖలు చేసిన ఫీజును SLPRB, A.P.వాపసు ఇస్తుంది.

8. వెరిఫికేషనుకు ధరఖాస్తు చేసే ప్రక్రియ క్రింద వివరించబడింది.

9. ఓ.ఎం.ఆర్.షీట్‌లో మార్కుల కౌంటింగ్‌లో పొరబాటు జరిగిందని భావించే అభ్యర్థులు వెయ్యిరుపాయాలు (రు.1000/-) రుసుము ఏదన్నా ఏ.పి.ఆన్‌లైన్ కేంద్రం నుంచి (మీ సేవ నుంచి కాదు) చెల్లించి వెబ్‌సైటు recruitment.appolice.gov.inలో 08.02.2017 నుంచి 10.02.2017 సాయంత్రం 5.గం. వరకు క్రింది ఫార్మాటులో సబ్మిట్ చేయాలి.

| హాల్ టిక్కట్ నెం. | అభ్యర్థి పేరు | తండ్రి పేరు | రిమార్కులు (పొరబాటు ఎక్కడ జరిగిందో రాయాలి) |
|---|---|---|---|
| | | | |

10. ఫీజుతో పాటు వచ్చిన సక్రమమైన ప్రతి ధరఖాస్తును పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో కమిటీ నిర్ణయమే తుది నిర్ణయం. చివరి తేదీ తర్వాత మరెలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు, పేరులేని లేదా అసంపూర్ణమైన అభ్యర్థనలు స్వీకరించబడవు.

11. ఓ.ఎం.ఆర్. షీటు వెరిఫికేషను కేవలం మరోసారి ఓఎంఆర్ షీట్ స్కాన్ చేసి, ఆర్సర్ కీ ప్రకారం ఇచ్చిన మార్కులను వెరిపై చేయడం మాత్రమే. మరెలాంటి రివాల్యుయేషన్ జరగదు.

12. ఫలితాలతో పాటు అభ్యర్థులు తాము దాఖలు చేసిన అప్లికేషన్ ఫారం1, అప్లికేషన్ ఫారం 2 కాపీలను కూడా డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో ఇచ్చిన సమాచారాన్ని మరోసారి సరిచూసుకోవాలి. ఏదైనా మార్పు చేయాలనుకుంటే అభ్యర్థి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలి. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు ఎక్కడ జరిగాయో అక్కడి జిల్లా పోలీసు కార్యాలయంలోనే సంప్రదించి సరయిన సమాచారాన్ని తగిన సర్టిఫికేట్లను దాఖలు చేయాలి. ఈ విధంగా కరక్షన్లు చేసుకోడానికి చివరి తేదీ 13.02.2017 సాయంత్రం 5 గం.

మరేమైనా వివరాలు అవసరమైతే అభ్యర్థులు హెల్ప్‌లైన్ నెంబర్లు 94414 50639, 0884-2340535, 0884-2356255కు ఫోను చేయవచ్చు లేదా (apslprb.pc@gmail.com). కు ఈ మెయిల్ చేయవచ్చు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్

చైర్మన్

స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్

ఆంధ్రప్రదేశ్